క్లుప్తంగా

రెండు బైకులు ఢీ.. ఇద్దరికి తీవ్ర గాయాలు

వలిగొండ : రెండు బైకులు ఢీకొన్న ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వలిగొండ మండలం నాగారం గ్రామానికి చెందిన గొల్ల ద శరథ ఆదివారం బైక్‌పై గొల్లపల్లి గ్రామానికి వెళ్లి సాయంత్రం తిరిగి వస్తున్నాడు. నాగారం గ్రా మ శివారులో గుర్తుతెలియని వ్యక్తి బైక్‌పై వేగంగా వస్తూ దశరథ బైక్‌ను ఢీకొట్టాడు. ప్రమాదంలో గొల్ల దశరథతో పాటు గుర్తుతెలియని వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. దశరథ పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాదుకు తరలించగా గుర్తుతెలియని వ్యక్తి స్థానిక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

చౌటుప్పల్ : అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతిచెందాడు. నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం కొక్కిరాలతండాకు చెందిన రమావత్ వెంకటేశ్వర్లు(38) చౌటుప్పల్‌లోని ఓ వాటర్‌ప్లాంటులో పని చేస్తున్నాడు. భార్యా, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆదివారం ఉదయం తన ఇంటి ముందు అరుగుపై విగతజీవుడిగా పడి ఉన్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు. మృతికి గల కారణాలపై పోలీసులు విచారణ చేపట్టారు. మృతుడి తండ్రి లాలునాయక్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంకటేశ్వర్లు మృతికి వివాహేతర సంబంధమే కారణంగా తెలుస్తుంది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య

చౌటుప్పల్ : కుటుంబ కలహాలతో మనస్తాపం చెందిన ఓ వివాహిత ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామానికి చెందిన పన్నాల సులోచన రెడ్డి(27) భర్త శ్రీనివాస్‌రెడ్డి మద్యానికి బానిసయ్యాడు. ఇటీవల కుటుంబ కలహాలు నెలకొన్నాయి. దీంతో ఆమె మనస్తాపం చెందిన శనివారం రాత్రి ఇంట్లోనే ఉరేసుకుంది. కొద్దిసేపటికి కుటుంబ సభ్యులు గమనించగా అప్పటికే మృతిచెందింది. మృతురాలి తల్లి ఆదివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సీఐ దేవేందర్ తెలిపారు.

దాచారంలో దొంగల హల్‌చల్

మోత్కూరు : మోత్కూరు మండల పరిధిలో దాచారం గ్రామంలో దొంగలు హల్‌చల్ సృష్టించారు. ఆలయంతో పాటు వ్యవసాయ బావుల వద్ద చోరీలకు పాల్పడ్డారు. దాచారం గ్రామంలోని దుర్గామాత ఆలయంలోకి దుండగులు చొబడి అమ్మవారి చిన్న విగ్రహం, ముక్కు పోగులు, గంటలు, హుండీ పగుల గొట్టి నగదు ఎత్తుకెళ్లి పోయారు. మాజీ ఎంపీటీసీ సభ్యుడు సూరారం యాదగిరి వ్యవసాయ బావి వద్ద మోటారు ఎత్తుకెళ్లారు. సమాచారం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ అండెం రజితారాజిరెడ్డి ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారని గ్రామస్తులు తెలిపారు.

కాంగ్రెస్‌కు జైకొట్టిన పట్టణాలు, పల్లెలు

భువనగిరి : నియోజకవర్గంలో భువనగిరి, భూదాన్‌పోచంపల్లి మున్సిపాలిటీలతో పాటు భువనగిరి, బీబీనగర్, వలిగొండ, భూదాన్‌పోచంపల్లి మండలాలు ఉన్నాయి. 2018లో జరిగిన ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన పైళ్ల శేఖర్‌రెడ్డికి భువనగిరి మండలంతో పాటు పట్టణంలో సుమారు 12 వేల ఓట్ల లీడ్ లభించింది. వీటితో పాటు బీబీనగర్, భూదాన్ పోచంపల్లి మండలంలో స్వల్ప ఆధిక్యత లభించింది. వలిగొండ మండలంలో కాంగ్రెస్‌కు 2 వేలకు పైగా లీడ్ వచ్చింది. ఈసారి రెండు మున్సిపాలిటీలతో పాటు బీబీనగర్, వలిగొండ మండల కేంద్రాలు, గ్రామాలు సైతం కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టాయి. వలిగొండ మండలంలో 7 వేలకు పైగా ఆధిక్యత లభించింది.

ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

భువనగిరిటౌన్ : ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్ అన్నారు. ఆదివారం భువనగిరిలో జరిగిన సీపీఎం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. భువనగిరి, మునుగోడు, నకిరేకల్, స్థానాల్లో సీపీఎంకు ఓటు వేసిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో అనురాధ, నర్సింహా, కృష్ణ, వెంకటేష్, సత్యనారాయణ, లక్ష్మీనర్సయ్య ఉన్నారు.

బీజేపీ సంబరాలు



చౌటుప్పల్‌లో బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకుంటున్న బీజేపీ నాయకులు

చౌటుప్పల్ : బీజేపీ మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం పట్టణ కేంద్రంలో బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్ , పార్టీ అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, పంతంగి సర్పంచ్ సత్యం తదితరులు ఉన్నారు.

హస్తం.. ఆనందోత్సాహాలు

భువనగిరి, ఆలేరు, మునుగోడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ జెండా ఎగరడంతో పార్టీ శ్రేణుల్లో సంబరాలు అంబరాన్నంటాయి. ఆదివారం మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. టపాసులు పేల్చి, స్వీట్లు పంచుకున్నారు. ఎన్నికల ఫలితాల నేపథ్యంలో జనం టీవీలకు అతుక్కుపోయారు. కౌంటింగ్ ఉన్నందున జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ ఆంక్షలు పెట్టారు. వాహనాలను రాయగిరి నుంచి బైపాస్ మీదుగా మళ్లించారు.

- సాక్షి నెట్‌వర్క్



భువనగిరిలో విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



యాదగిరిగుట్ట రూరల్ : సంబరాలు జరుపుకుంటున్న నాయకులు



ఆత్మకూరు(ఎం)లో కాంగ్రెస్ విజయోత్సవంలో భాగంగా బాణసంచా కాల్చుస్తున్న నాయకులు



ఆలేరు మున్సిపాలిటీలో సంబరాలు చేసుకుంటున్న కార్యకర్తలు, నాయకులు



అడ్డగూడూర్ : ధర్మారంలో..



మోత్కూరులో..



చౌటుప్పల్ : ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు



బీబీనగర్ : సంబరాల్లో పాల్గొన్న నాయకులు

ధ్రువీకరణ పత్రాల స్వీకరణ



భువనగిరి ఎమ్మెల్యేగా ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



ఆలేరు ఎమ్మెల్యేగా ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న బీర్ల అయిలయ్య

ఖిలా పై ఎగిరిన కాంగ్రెస్ జెండా

భువనగిరి : భువనగిరి ఖిలాపై కాంగ్రెస్ జెండా ఎగిరింది. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించారు. నియోజకవర్గం వ్యాప్తంగా మొత్తం 2,16,995 మంది ఓటర్లు ఉండగా ఈ ఎన్నికల్లో 1,95,195 ఓట్లు పోలయ్యాయి. నోటాకు 882 ఓట్లు రాగా 22 ఓట్లు రిజక్టయ్యాయి.

భువనగిరి నియోజకవర్గంలో అభ్యర్థులకు వచ్చిన ఓట్ల వివరాలు..

అభ్యర్థి పేరు, పార్టీ	వచ్చిన ఓట్లు
కుంభం అనిల్‌కుమార్ (కాంగ్రెస్)	- 102742
పైళ్ల శేఖర్‌రెడ్డి (బీఆర్‌ఎస్)	- 76541
గూడూరు నారాయణరెడ్డి (బీజేపీ)	- 9200
కొండమడుగు నర్సింహ (సీపీఎం)	- 1315
గుండాల లక్ష్మీనారాయణగౌడ్ (స్వతంత్ర)	853
గుండు సంజీవులు (స్వతంత్ర)	- 744
ముఖేష్ రేణికుంట్ల (ప్రజా ఏక్తా పార్టీ)	- 560
నల్ల నరేందర్ (ధర్మ సమాజ్ పార్టీ)	- 545
నీల నర్సింహ (ఆధార్ పార్టీ)	- 515
జీరం సతీష్ (దళిత బహుజన పార్టీ)	- 385
గాడిపల్లి పరమేశ్వర్ (ఆల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్)	- 356
సందీప్‌రెడ్డి రావి (స్వతంత్ర)	- 372
తోట శ్రీనివాస్ (యుగ తులసి పార్టీ)	- 280
పూస శ్రీనివాస్ (తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణ పార్టీ)	- 258
గోర్ల అంజనేయులు (స్వతంత్ర)	- 140
అవుశెట్టి పాండు (స్వతంత్ర)	- 133
అతహర్ మహమ్మద్ స్వతంత్ర	- 114
పట్టి నరేష్ (ఆల్ ఇండియా హిందు స్థాన్ కాంగ్రెస్ పార్టీ	- 73
పల్లెర్ల మైసయ్య (భారతీయ స్వదేశీ కాంగ్రెస్ పార్టీ	- 66
నోటా	- 882
రిజక్టయినవి	- 22

పోస్టల్ బ్యాలెట్ ఓట్లలో కాంగ్రెస్‌దే హవా

భువనగిరి : నియోజకవర్గంలోని పలువురు ప్రభుత్వ ఉద్యోగులతోపాటు వృద్ధులు, దివ్యాంగులకు ఎన్నికల అధికారులు పోస్టల్ ఓటు వేసేందుకు అవకాశం ఇవ్వగా అందులో కాంగ్రెస్ పార్టీకి అధికంగా ఓట్లు వచ్చాయి. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి 672, బీఆర్‌ఎస్‌కు 231, బీజేపీకి 76, సీపీఎంకు 5, ప్రజా ఎక్తా పార్టీకి 7,తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణ సమితి పార్టీకి 5, ఆల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్ పార్టీకి 1, యుగ తులసి పార్టీకి 1, ధర్మ సమాజ్ పార్టీకి 4, ఆధార్ పార్టీ 3, భారతీ స్వదేశీ కాంగ్రెస్ పార్టీకి 3, దళిత బహుజన పార్టీకి 2, గుంజు సంజీవులు స్వతంత్ర అభ్యర్థికి 2, గోర్ల ఆంజనేయులు స్వతంత్ర అభ్యర్థికి 1, సందీప్‌రెడ్డి స్వతంత్ర అభ్యర్థికి 1 చొప్పున ఓట్లు వేశారు. నోటాకి సైతం 3 ఓట్లు వచ్చాయి.

ఆలేరు నియోజకవర్గంలో..

యాదగిరిగుట్ట: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వివిధ శాఖల్లో పని చేసే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్యకు 739 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలవగా బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డికి 191 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలయ్యాయి. బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనివాస్‌కు 56 ఓట్లు వచ్చాయి. పోస్టల్ బ్యాలెట్ ఓట్లలో సైతం కాంగ్రెస్ పార్టీ ఆధిక్యతను చాటుకుంది.

ప్రజా తీర్పును గౌరవిస్తున్నా

- ఆలేరు బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత

యాదగిరిగుట్ట: ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నాని ఆలేరు బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత అన్నారు. ఆదివారం అరోరా కళాశాల ఎన్నికల కౌంటింగ్ హాల్ బయటకు వచ్చిన ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రజలు మార్పును కోరుకున్నారని భావిస్తున్నామన్నారు. ఆ మార్పుకు తగ్గట్లుగా వా ఓటు ద్వారా తీర్పును ఇచ్చారన్నారు. ప్రజలే మా దేవుళ్లని రాబోయే రోజుల్లో బీఆర్‌ఎస్ పార్టీకి మంచి భవిష్యత్ ఉంటుందని అనుకుంటున్నామన్నారు. గామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు వెన్నంటి ఉన్న కార్యకర్తలు, నాయకులకు కృతజ్ఞలు తెలిపారు. ప్రజా క్షేత్రంలో ఉండి, ప్రజలకు అనుకూలంగా ఉండి ప్రజల మధ్యలో పని చేస్తామన్నారు.పార్టీ ఆలోచన మేరకు రాబోయే రోజుల్లో ఏమీ చేయాలనేది ఆలోచిస్తామన్నారు.

కౌంటింగ్ కేంద్రం వద్ద కాంగ్రెస్ కార్యకర్తల హంగామా

భువనగిరి రూరల్ : భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు ఆదివారం స్థానిక ఆరోరా ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించారు. లెక్కింపు కేంద్రాల వద్దకు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఉదయం 7గంటల నుంచే చేరుకోవడం మొదలు పెట్టారు. రెండు రౌండులు పూర్తి కాగానే ఫలితాలు కాంగ్రెస్‌కు మెజార్టీ వస్తుండడతో బీఆర్‌ఎస్ నాయకులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. అదే విధంగా మిగతా రౌండ్లలో కూడా కాంగ్రెస్‌కు మెజార్టీ వస్తుండడంతో ఆ పార్టీ కార్యకర్తల సంబరాలు అంబరాన్నంటాయి. పదో రౌండ్ తర్వాత లెక్కింపు కేంద్రం నుంచి భువనగిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి బయటకు రావడంతో కుంభం గెలుపు ఖాయమని తేలింది. అనంతరం విజయోత్సవం జరుపుకున్నారు.

సస్పెండ్ చేయడం దుర్మార్గం

భువనగిరిటౌన్ : ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపొందడంతో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని డీజీపీ అంజన్‌కుమార్ మర్యాద పూర్వకంగా కలిసినందుకుగాను అతడిని ఈసీ సస్పెండ్‌చేయడం దుర్మార్గమని భువనగిరి మాజీ ఎమ్మెల్యే కొమ్మిడి నర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఎలక్షన్ కమిషన్ తీరు చూస్తుంటే భూస్వామి కింద పనిచేస్తున్నట్లు కనిపిస్తుందన్నారు. కేసీఆర్ కనుసన్నల్లోనే ఈసీ నడుస్తున్నట్లు, డీజీపీని సస్పెండ్ చేయడంతో తేలిపోయిందన్నారు. వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పి డీజీపీ సస్పెన్షన్‌ను కేంద్ర ఎన్నికల కమిషన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

బీఆర్‌ఎస్ అధ్యక్షుడి ఇంటిపై రాళ్ల దాడి

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని మల్లాపురం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య ఇంటిపై గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం రాళ్లతో దాడి చేశారు. ఈ దాడిలో ఇంటి అద్దాలు ధ్వంసమయ్యాయి. దాడి సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం జరగలేదు. సమాచారం తెలుసుకున్న కర్రె వెంకటయ్య ఇంటి వద్దకు వెళ్లి పరిస్థితిని తెలుసుకుని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గ్రామానికి చెందిన కాంగ్రెస్‌లోని పలువురు కార్యకర్తలే దాడి చేశారని, వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

శ్రీకాంతాచారికి ఘన నివాళి

మోత్కూరు : తెలంగాణ మలి దశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి 14వ వర్ధంతిని మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఆదివారం బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంతాచారి చిత్రపటానికి బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు చిలుకమర్రి బాబుచారి, కొమ్ము సంతోష్, దొంతోజు సోమలింగం, పెండ్యాల మధు, శ్రీకాంత్, రవీందర్‌రెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతిని ఆదివారం విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మారోజు అనంతచారి, కన్నెకంటి వెంకటేశ్వరాచారి, చొల్లేటి పాండురంగాచారి, శానగొండ వెంకటాచారి, గందమోజు దశరథాచారి, మారోజు రాఘవాచారి, గుంటోజు సైదాచారి, ఎస్ఎన్ చారి, ఆకవరం ఉదయ్‌చారి, దేవరకొండ నర్సింహాచారి, చెన్నోజు శ్రీను ఎండీ నాజర్, గోపగోని ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరులో కాంగ్రెస్ పార్టీకే పట్టం

యాదగిరిగుట్ట: అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఆలేరు నియోజకవర్గంలో 21 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. నియోజకవర్గంలో మొత్తం ఓట్లు 2,33,266 ఉండగా ఇందులో 2,12,102 ఓట్లు పోలయ్యాయి. కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ ప్రధాన పార్టీలతో పాటు వివిధ రాజకీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసిన వారికి వచ్చిన ఓట్ల వివరాలు ఇలా ఉన్నాయి.

ఆలేరులో పోటీ చేసిన అభ్యర్థుల ఓట్ల వివరాలు

అభ్యర్థి పేరు, పార్టీ	వచ్చిన ఓట్లు
బీర్ల అయిలయ్య (కాంగ్రెస్)	- 1,22,140
గొంగిడి సునిత (బీఆర్‌ఎస్)	- 72,504
పడాల శ్రీనివాస్ (బీజేపీ)	- 9,659
కందాడి మణిపాల్‌రెడ్డి (తెలంగాణ రిపబ్లికన్ పార్టీ)	- 231
గడ్డమీది శ్రావణి (అలైన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రీఫామ్స్ పార్టీ)	- 752
పెంట రమేష్ (బహుజన ముక్తి పార్టీ)	- 263
ప్రహ్లద్ (తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణ సమితి పార్టీ)	- 102
బుగ్గ శ్రీకాంత్ (విద్యార్థుల రాజకీయ పార్టీ)	- 78
రాసాల వినోద్ కుమార్ (ధర్మ సమాజ్ పార్టీ)	- 117
శిఖ శ్రీనివాస్ (యుగ తులసీ పార్టీ)	- 153
నూచు శివకుమార్ (ఇండియన్ ప్రజా కాంగ్రెస్)	- 83
కొలిపాక బాలరాజు (స్వతంత్ర)	- 119
గుజ్జుల రామచంద్రారెడ్డి (స్వతంత్ర)	- 188
గున్న శ్రీదేవి (స్వతంత్ర)	- 644
జాలిగం శ్రీకాంత్ (స్వతంత్ర)	- 921
టీరావత్ గోపి నాయక్ (స్వతంత్ర)	- 1591
పాలడుగు ఉపేంద్ర (స్వతంత్ర)	- 1206
భూక్యా గణేష్ (స్వతంత్ర)	- 956
ఎం.కృష్ణ (స్వతంత్ర)	- 109
వి.శ్రీనివాస్‌రెడ్డి (స్వతంత్ర)	- 213
నుంచు దేవయ్య (స్వతంత్ర)	- 73
నోటా	- 659
రిజెక్టు అయినవి	- 16

మునుగోడులో రాజగోపాల్ రెడ్డి జయకేతనం

చౌటుప్పల్ : మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మొత్తం 39 మంది ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేశారు. వీరిలో ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ అభ్యర్థుల నడుమ పోటీ నెలకొంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి 40వేల 590 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించారు. కాగా నియోజకవర్గంలో మొత్తం ఓట్లు 2,52,699 ఉండగా అందులో 2,32,759 ఓట్లు పోలయ్యాయి. వాటిలో నోటాకు 849 నమోదు కాగా 57ఓట్లు తిరస్కరణకు గురయ్యాయి.

మునుగోడు నియోజకవర్గంలో అభ్యర్థులకు పోలైన ఓట్లు

అభ్యర్థి పేరు, పార్టీ	పోలైన ఓట్లు
కె.ప్రభాకర్‌రెడ్డి (బీఆర్‌ఎస్)	- 79034
కె.రాజగోపాల్‌రెడ్డి (కాంగ్రెస్)	- 119624
సిహెచ్.కృష్ణారెడ్డి (బీజేపీ)	- 22319
డి.నర్సిరెడ్డి (సీపీఎం)	- 2351
ఏ.వెంకటేశం (బీఎస్‌పీ)	- 62
ఏ.వేణుకుమార్ (బీఎల్పీ)	- 222
ఈ.గాలయ్య (డీఎస్‌పీ)	- 1708
కె.ప్రభాకర్‌రెడ్డి (ఏడీఆర్‌పీ)	- 368
కె.వి.గౌడ్ (ఎస్‌జెపీఐ)	- 167
కె.శివకుమార్ (యుగతులసి)	- 150
కెఎస్.ప్రజాపతి (ఎస్ఎస్‌కె పార్టీ)	- 164
జె.కృష్ణ (టీఆర్ సమితి)	- 117
నర్సింహ్మాగిరి (బీఆర్‌సోషలిస్ట్)	- 128
ఎస్.సురేష్ (టీఆర్ పార్టీ)	- 271
బి.నరేష్ (ఎస్‌సి పార్టీ)	- 704
ఏ.శ్రీనివాస్‌వానులు (జీసీవై పార్టీ)	- 1085
ఏ.వెంకటేశ్వర్లు (స్వతంత్ర)	- 915
ఏ.సికిందర్‌నాయక్ (స్వతంత్ర)	- 344
యు.మల్లేష్ (స్వతంత్ర)	- 217
కె.చందర్ (స్వతంత్ర)	- 116
కె.యాదయ్య (స్వతంత్ర)	- 91
కె.వెంకటయ్య (స్వతంత్ర)	- 47
కె.యాదయ్య (స్వతంత్ర)	- 31
బి.విజయ్‌కుమార్ (స్వతంత్ర)	- 187
సిహెచ్.శివకుమార్ (స్వతంత్ర)	- 63
డి.పరశురాం (స్వతంత్ర)	- 51
నరేంద్ర.వి (స్వతంత్ర)	- 49
నర్రి.స్వామి (స్వతంత్ర)	- 47
పి.వినోద్‌కుమార్ (స్వతంత్ర)	- 220
బి.వెంకటయ్య (స్వతంత్ర)	- 151
బీవీఆర్ (స్వతంత్ర)	- 345
ఎం.వెంకటేశ్వర్లు (స్వతంత్ర)	- 345
ఎం.చందు (స్వతంత్ర)	- 392
కుమార్.ఎం (స్వతంత్ర)	- 311
వై.పరమేష్ (స్వతంత్ర)	- 89
వి.వెంకట్‌రెడ్డి (స్వతంత్ర)	- 57
సత్యనారాయణ.ఆర్ (స్వతంత్ర)	- 17
సత్తయ్య (స్వతంత్ర)	- 40
ఏ.హరిప్రసాద్ (స్వతంత్ర)	- 200

నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటా : రాజగోపాల్‌రెడ్డి



పార్టీ కార్యకర్తలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

చౌటుప్పల్ : ఎమ్మెల్యేగా నావిజయంలో భాగస్వాములైన మునుగోడు నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేగా విజయం సాధించిన అనంతరం ఆదివారం రాత్రి చౌటుప్పల్‌కు వచ్చిన రాజగోపాల్‌రెడ్డి పార్టీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన వచ్చిందన్నారు. ఎంతో నమ్మకంతో తనకు ఓటు వేసి గెలిపించిన ప్రజల ఆశయాలు, ఆకాంక్షలను నెరవేరుస్తానని తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహ, చిక్క నర్సింహ, మొగుదాల రమేష్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, కొయ్యడ సైదులు, తడక చంద్రకిరణ్, కామిశెట్టి శైలజభాస్కర్, చెరుకు లింగస్వామి, వర్కాల రాము, యాదయ్య పాల్గొన్నారు.

యాదాద్రిలో భక్తుల రద్దీ

యాదగిరిగుట్ట : యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. కార్తీక మాసం, మరోవైపు సెలవు రోజు కావడంతో హైదరాబాద్ జంటనగరాలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. క్యూలైన్లు, ప్రసాద విక్రయశాల, బస్టాండ్, వ్రత మండపం, కల్యాణకట్ట, పుష్కరిణి తదితర ప్రాంతాలన్నీ కోలాహలంగా మారాయి. ధర్మదర్శనానికి 3 గంటలు, వీఐపీ దర్శనానికి గంటన్నర సమయం పట్టిందని భక్తులు వెల్లడించారు. అదే విధంగా భక్తులు దీపాలు వెలిగించారు. మరికొందరు వ్రతాలు ఆచరించి మొక్కులు తీర్చుకున్నారు. వ్రతాల ద్వారా రూ.10,48,800 ఆదాయం రాగా నిత్య పూజలతో రూ.64,67,273 ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.



వ్రతాలు నిర్వహిస్తున్న భక్తులు

గెలిచిన అభ్యర్థుల బయోడేటా

కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



నియోజకవర్గం : భువనగిరి
పేరు : కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి
వయస్సు: 62
విద్యార్హత: ఇంజనీరింగ్
తల్లిదండ్రులు: శ్రీనివాస్‌రెడ్డి, ప్రేమలత
భార్య: కిరణ్‌జ్యోతి
కుమారుడు: శ్రీరాంరెడ్డి
కుమార్తెలు: కీర్తిరెడ్డి, స్ఫూర్తిరెడ్డి
నివాసం: వలిగొండ, ప్రస్తుతం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్
వృత్తి: వ్యాపారం

రాజకీయ ప్రస్థానం

2016నుంచి 2018 వరకు భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్‌గా పనిచేశారు. 2018లో జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2018 నుంచి ఈ ఏడాది జూలై వరకు డీసీసీ అధ్యక్షుడిగా కొనసాగారు. జూలైలో బీఆర్‌ఎస్‌లో చేరి ఆగస్టులో కాంగ్రెస్‌లో చేరారు.

బీర్ల అయిలయ్య



బీర్ల అయిలయ్య

నియోజకవర్గం : ఆలేరు
పేరు : బీర్ల అయిలయ్య
గ్రామం : సైదాపురం, యాదగిరిగుట్ట
తల్లిదండ్రులు : బీర్ల బుచ్చమ్మ – సోమరాజు.
భార్య : అనిత
కూతుళ్లు : అరుంధతి, శృతి
కుమారుడు : శివమణి
చదువు : బీ.ఏ.
వృత్తి : బిజినెస్, రాజకీయం.

రాజకీయ ప్రస్థానం

1991లో ఎన్ఎస్‌యూఐలో చేరారు.
1991లో సైదాపురంలో పాల సంఘం చైర్మన్‌గా నియామకం. ఆ పదవీలోనే ఇప్పటికి కొనసాగుతున్నారు.
1997లో ఎస్ఎల్ఎన్ఎస్ డిగ్రీ కాలేజ్ భువనగిరిలో కాలేజ్ జనరల్ సెక్రటరీ.
2002 నుంచి 2006 వరకు నీటి సంఘం చైర్మన్‌గా బాధ్యతలు.
2006 నుంచి 2013 వరకు సైదాపురంలో సర్పంచ్
2008 నుంచి 2018 వరకు యాదగిరిగుట్ట మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు.
2013 నుంచి 2018 వరకు యాదగిరిగుట్టలో ఎంపీటీసీగా కొనసాగారు.
2018 నుంచి కాంగ్రెస్ పారీ ఆలేరు నియోజకవర్గ కో ఆర్డినేటర్‌గా పనిచేశారు.
2018లో బీర్ల ఫౌండేషన్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.
2022లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు.
ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో సమీప అభ్యర్థి గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డిపై 49,636 మెజార్టీతో గెలుపొందారు.

స్ట్రాంగ్‌రూంలకు సీల్

భువనగిరి : భువనగిరి నియోజకవర్గానికి సంబంధించి స్థానిక అరోరా ఇంజనీరింగ్ కళాశాలలో ఓట్లు లెక్కించారు. కౌంటింగ్ అనంతరం ఈవీఎంలను అదే కళాశాలలో భద్రపరిచి తాళంవేసి సీల్‌వేశారు.

'రీజినల్' బాధితులు కాంగ్రెస్ వైపే

భువనగిరి : భువనగిరి నియోజకవర్గ పరిధిలో రీజినల్ రింగ్ రోడ్డు బాధిత గ్రామాలు కాంగ్రెస్‌కే జైకొట్టాయి. 13 గ్రామాలు ఉండగా బీఎన్ తిమ్మాపురం మినహా మిగిలిన 12 గ్రామాల్లో అత్యధికంగా కాంగ్రెస్ అభ్యర్థికే ఓట్లు పోలయ్యాయి. బస్వాపురంలో బీఆర్‌ఎస్‌కు 134ఓట్ల అధిక్యత లభించింది.

కౌంటింగ్ మధ్యలోనే వెళ్లిపోయిన అభ్యర్థులు

భువనగిరి : భువనగిరి నియోజకవర్గానికి సంబంధించి ఓట్ల లెక్కింపు స్థానిక అరోరా ఇంజనీరింగ్ కళాశాలలో చేపట్టారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు పైళ్ల శేఖర్‌రెడ్డి, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, గూడూరు నారాయణరెడ్డి ఉదయం కౌంటింగ్ కేంద్రానికి చేరుకున్నారు. మొదటి రౌండ్ నుంచే కాంగ్రెస్ పార్టీ లీడ్ కొనసాగడంతో బీఆర్‌ఎస్, బీజేపీ అభ్యర్థులు పైళ్ల శేఖర్‌రెడ్డి, గూడూరు నారాయణరెడ్డి మధ్యలోనే కౌంటింగ్ కేంద్రం నుంచి వెళ్లిపోయారు.

గొంగిడి సునీత స్వగ్రామంలో కాంగ్రెస్‌కు లీడ్

యాదగిరిగుట్ట: ఆలేరు బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి స్వగ్రామమైనా యాదగిరిగుట్ట మండలం వంగపల్లిలో కాంగ్రెస్ పార్టీ అధిక ఓట్లు సాధించింది. బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతకు 1126 ఓట్లు రాగా.. కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్యకు 1194, బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనివాస్‌కు 46 ఓట్లు వచ్చాయి. దీంతో కాంగ్రెస్ పార్టీకి 68 ఓట్ల ఆధిక్యత వచ్చింది. ఇక కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య స్వ గ్రామమైన వంగపల్లిలో కాంగ్రెస్ పార్టీ లీడ్ కొనసాగించింది. బీర్ల ఐలయ్యకు 811 ఓట్లు రాగా.. గొంగిడి సునీతకు 440, బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనివాస్‌కు 16 ఓట్లు పోలు అయ్యాయి. కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్యకు 371 అధిక ఓట్లు వచ్చాయి.

భువనగిరిలో డిపాజిట్ గల్లంతు

భువనగిరి : భువనగిరి నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డికి డిపాజిట్ దక్కలేదు. కేవలం 9,200 ఓట్లు మాత్రమే వచ్చాయి. సాధారణంగా పోలైన మొత్తం ఓట్లలో 10 శాతం వస్తేనే డిపాజిట్ లభిస్తుంది. ఆ ప్రకారంగా సుమారు 19వేల వరకు ఓట్లు రావల్సి ఉంది. కానీ, 9200 ఓట్లు మాత్రమే రావడంతో డిపాజిట్ కోల్పోయారు. అలాగే సీపీఎం అభ్యర్థి కొండ మడుగు నర్సింహకు డిపాజిట్ దక్కలేదు. ఆయనకు కేవలం 1315 ఓట్లు మాత్రమే వచ్చాయి.

ఘనంగా పంఖా ఊరేగింపు

భువనగిరిటౌన్ : పట్టణంలోని సమద్ చౌరస్తా వద్ద ఉన్న హజరత్ లాల్ షావలి బాబా పంఖా ఊరేగింపు ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ ఎస్ఐ అరుణ్‌కుమార్ హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో ఎండీ ఇస్తియాక్, ఎండీ సిరాజ్, ఫయాజ్, కామ్రాన్, హుస్సేన్, ఖాజాపాషా, ఆమేర్, రేయ్యాన్ పాల్గొన్నారు.